




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 30 జూన్ 2025 పేజీలు 8


### ప్రైవేట్ స్కూల్స్‌లో
# ఫీజుల మోత

- స్టేషనరీ ముసుగులో బాదుడే బాదుడు
- వసతులు అరకొర.... అయినా అక్రమ దందా....
- బెంబేలు ఎత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.....
- ఫీజుల నియంత్రణలో ప్రభుత్వ వైఫల్యం...
- మామూళ్ళ మత్తులో అధికార యంత్రాంగం




**జగ్గయ్యపేట జూన్ 29 మేజర్ న్యూస్ :** తమ బ్రతుకు కంటే తమ పిల్లల భవిష్యత్తు చాలా బాగుండాలనే చిన్న ఆశతో ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను కష్టపడి చదివించి ఉన్నత శిఖరాలను సాధించాలని ఎలాగైనా ప్రయోజకులను చేయాలని ఆశతో వారి సంపాదనలో ఎక్కువ శాతం వారి పిల్లల చదువుకే వారి స్తోమతను బట్టి ఖర్చు పెడుతూ ఉంటారు. తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా చేసుకొని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు నాణ్యత విద్యా అనే పేరుతో విద్యా వ్యాపారం చేస్తూ కొన్ని కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై మిగతా 2లో...




# ప్రమాదాలకు నెలవుగా
## రైతు సేవా కేంద్రం

- పెచ్చులూడిన పైకప్పు.. విష సర్పాల సంచారం
- ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక బిక్కుమంటున్న ఉద్యోగులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పెచ్చులూడిన పైకప్పు బీటలవారిన గోడలు విష సర్పాల సంచారం ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక రైతు సేవా కేంద్రం ఉద్యోగులు మీకు బిక్కుమంటున్నారు. మండల పరిధిలోని కొత్త ఎడ్లలంకలోని రైతు సేవా కేంద్రం భవనం శిథిలావస్థకు చేరడంతో భవనం పైకప్పు సిమెంట్ పెచ్చులు ఊడి పడుతున్నాయి. కింద నుండి పెద్ద పెద్ద పాములు వచ్చి సిబ్బందిన భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. భవనం పెచ్చులు ఊడటంతో మిగతా 2లో



వైసీపీ పాలనలో ఇంటింటికి మోసం...
# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం
### విజయవాడ నగరవాసులకు వరం జి.వో నెంబర్ 30
### ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏడాదిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంటింటికి సంక్షేమం అందితే, వైసిపి పాలనలో ఇంటింటికి మోసం జరిగింది. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమం అందించటంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూడా జరుగుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమనియోజకవర్గంలోని వెస్ట్ రైల్వే గేట్ దగ్గర గల షా జహూర్ ముసాఫిర్ ఖానాలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బూత్, యూనిట్, క్లస్టర్ 2

## ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు
# జిల్లాస్థాయి పురస్కారాలు

- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు
- ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ జులై 31
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)



## ప్రమాదాలకు నెలవుగా రైతు సేవా కేంద్రం

ఇనప సువ్వలు బయటపడి ఏ క్షణం కూలుతుందో అర్థం కాక ఒకవైపు మరోవైపు పాములు సంచరించడంతో సిబ్బంది భయం భయంగా విధులు




నిర్వహిస్తున్నారు. సొంత భవనం నిర్మాణం గత ప్రభుత్వంలోనే చేపట్టినప్పటికీ కూటమి ప్రభుత్వం ఆ పనులు నిర్వహించకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు భవనం పైనుంచి వర్షం సైతం పడుతుందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం నుండి ఏ విధమైన ప్రమాదం జరగకముందే రైతు భరోసా కేంద్రాన్ని మరొక భవనంలోకి మార్చాలని సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రంలో విధులు నిర్వహించేది మహిళా ఉద్యోగులే కావడంతో పాములు ఏ క్షణాన కార్యాలయంలోకి వస్తాయో అర్థం కాని పరిస్థితిలలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేస్తారు అది భవనంలోకి మారుస్తారు వేచి చూడాలి.

## ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు

**మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు**

**ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ జులై 31**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 29, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయడం జరుగుతుందని ఎన్ టి ఆర్ జిల్లా పరిధిలోని ఫోటో జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు. ఫొటోగ్రాఫర్లు జులై 31వ తేదీలోగా తమ ఎంట్రీలు పంపాల్సి ఉంటుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని.. మొదటి విభాగంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్‌టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపొచ్చున్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం - 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక సెక్షన్ నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు సెక్షన్ల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చు. 2024, జూన్ 12 నుంచి 2025, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలి. ఫొటో సైజు 12x10 ఉండాలని, ఫొటోలు ఎన్‌టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలి. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదు. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని, ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్‌వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ-520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చునని ఇతర వివరాలకు 9121215373లో సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల మోత

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుకున్న ఆశలను ఆదాయ వనరులుగా మార్చుకొని ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయి. ఈ తరహాలోనే జగ్గయ్యపేట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ లో వివిధ రకాల ఫీజుల పేరుతో అక్రమ దందాను నిర్వహిస్తూ పాఠశాల యాజమాన్యాలు అక్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని విద్యార్థిని తల్లిదండ్రులు బేంబేలు ఎత్తుతున్నారు. గత సంవత్సర ఫీజులు కంటే ఈ సంవత్సరం 10 నుంచి 20% పెంచి అందిన కాడికి దోచుకోవడం జరుగుతుంది. అంతేగాక స్టేషనరీ లోను యూనిఫామ్స్ షూస్ టై తదితర వస్తువులను సైతం వారి పాఠశాలలోనే ఏర్పాటు చేసి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్న వైనం ప్రైవేట్ స్కూల్స్ లో కనిపిస్తుంది. సగటున ఒక్కొక్క పాఠశాలలో ఒక విద్యార్థి నుండి సుమారుగా 2000 రూపాయల నుండి 8000 రూపాయల పైనే స్టేషనరీ కి అయ్యే ఖర్చు కంటే అదనంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ విధంగా ఒక్కొక్క పాఠశాలకు విద్యార్థుల నుంచి సుమారు 10 నుండి 40 లక్షల రూపాయల వరకు స్టేషనరీ ముసుగులో అక్రమంగా వసూలు చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని తపోవనం,విజ్ఞాన్,చేగు,లిటిల్ ఏంజెల్స్, నారాయణ, చైతన్య, వెంకటేశ్వర, నాగార్జున సెయింట్ ఆన్స్ మరికొన్ని స్కూల్స్‌లో ఈ అక్రమ దందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా ప్రవేట్ స్కూల్స్ లో అక్రమ దోపిడీ జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు కళ్ళు ఉండి చూడ లేనట్టుగా చెవులు ఉండి వినలేనట్టుగా నోరు ఉండే మాట్లాడలేనట్టుగా వ్యవహరించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే అధిక ఫీజులు వసూలు చేయడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. గత ప్రభుత్వంలో కంటే ప్రస్తుత ప్రభుత్వంలో ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ లేదు అని ప్రైవేట్ విద్యా సంస్థలు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. దీనితో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. కనుక ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ప్రవేట్ స్కూల్స్ లో జరుగుతున్న అక్రమ దందాను అరికట్టాలని అలాగే ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలు నడుచుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న స్థానిక అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

## గంగానమ్మకు ఆషాడ సారి సమర్పణ

**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరులో కొలువై ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మ వారికి ఆషాడమాసం సందర్భంగా ఆషాడ సారి ఘనంగా ప్రారంభం అయింది. తొలిరోజు ఎర్ర రెడ్డిపాలెం గ్రామస్తుల చేతుల మీదుగా అమ్మ వారికి ఆషాడ సారే సమర్పించారు. ఆదివారం మేళ తాళాలు మంగళ వాయిద్యాల వద్ద నుంచి మురళి కోలాటం నృత్యం చేస్తూ భారీ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి భక్తులు పసుపు కుంకుమ పువ్వులు సమర్పించారు.



**వైసీపీ పాలనలో ఇంటింటికి మోసం**

# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం..




(మొదటిపేజీ తరువాయి)

ఇన్చార్జులకు, డివిజన్ అధ్యక్షులకు సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించమని ఆదేశించారని, రాష్ట్రంలోనే ముందుగా పశ్చిమ నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించటం ఆనందంగా వుందన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన విధంగా వెయ్యి రూపాయిలు పెంచి పెన్షన్ ఇస్తున్నాము, అన్న క్యాంటీన్లు ప్రారంభించాము, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాము..తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు ఆగస్టు 14వ తేదీ పదిహేను వేల రూపాయాలు బ్యాంక్ ఎకౌంట్స్ లో వేయనున్నారని తెలిపారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లివందనం కింద పదిహేను వేలు ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నసంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్రాన్నిముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో వివరించాలన్నారు. నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగులు అందించేందుకు డేటా సేకరణ పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిరుద్యోగ భృతి అందిస్తారన్నారు. వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు పన్నెండు రోజులు నగరంలోని వుండి సాధారణ స్థితి తీసుకురావటంతో పాటు నగరవాసులు అన్ని విధాలుగా నిలదొక్కుకోవటానికి ఏ విధంగా కృషి చేశాడో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ కొండ ప్రాంత ప్రజలకు అందించిన వరం జి.వో నెంబర్ 30...కొండ ప్రాంతాల్లో నివసించే వారి స్థలాలు రెగ్యూలరైజ్ కానున్నాయి..ఈ విషయాలను ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరించాలన్నారు. తాను కూడా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొంటానన్నారు. ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో రోజు విడిచి రోజు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొంటానన్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టాబత్తుని శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టిడిపిరాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకిరాజు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, అబ్దుల్ హర్షద్, తెలుగు దేశంసీనియర్ నాయకుడు కామాదేవ రాజులతో పాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పామర్రు మండల కమిటీ ఏకగ్రీవం



పామర్రు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ పామర్రు మండల నూతన కమిటీ నియామకంపై సభ్యులు ఏకాభిప్రాయంతో ఉన్నారని నియోజకవర్గ పరిశీలకులు కోట వీరబాబు తెలిపారు. పామర్రు లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఈ మేరకు పార్టీ కార్యకర్తలు, నాయకుల నుండి అభిప్రాయ సేకరణ జరిపారు. ఈ కమిటీ ఎంపికకు సంబంధించి నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శాయన పుష్పావతి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఐ.ప్రేమచంద్ర కరుణ కుమార్, మండల పరిశీలకులుగా పెనమలూరు నియోజకవర్గానికి చెందిన దేవినేని రాజా వెంకటేశ్వరప్రసాద్ లు పాల్గొని పార్టీ కార్యకర్తల నుండి అభిప్రాయాలను సేకరించారు. ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఈడే నానిలను తిరిగి కొనసాగించాలని కార్యకర్తలు ఏకాభిప్రాయం వెలిబుచ్చారు. పాత కమిటీని తిరిగి కొనసాగించాలని సభ్యులందరూ ఏకాభిప్రాయంతో సూచనలు చేశారని ఈ సందర్భంగా వీరబాబు తెలిపారు. దీనిపై ఈ ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీకి పంపిస్తామని, రాష్ట్ర పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను ఐవిఆర్ఎస్ ద్వారా సేకరణ చేస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్ర పార్టీ ఈ కమిటీలను ప్రకటిస్తుందని వీరబాబు తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్, పామర్రు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, మండపాక శంకర్ బాబు, చాట్ల రమేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిశీలకులు, సీనియర్ నాయకులతో కలిసి నూతన పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక కాబడిన కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఈడే నాని లను సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అధికారంలో లేనప్పుడు మండలంలో పార్టీని సమర్థవంతంగా నడిపిన ప్రవీణ్ చంద్ర, నానిలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందిస్తూ రామన్న కాలంలో కూడా పార్టీని మరింత బలవపేతం చేస్తారనే నమ్మకం వారిపై ఉందని పేర్కొన్నారు.

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 172వ ఉచిత కంటి శుక్లముల వైద్యశిబిరం జరిగింది. శిబిరంలో డాక్టరు బి.మోహనరావు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహిం చి 33 మందిని ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించ గా, వారికి విజయవాడ అమరా వతి కంటి ఆసుపత్రిలో బుధ, గురువారాల్లో ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వదరా హరిగోపాల్, వరదా రాజశేఖర్, దేసు జయలక్ష్మి, దింటకుర్తి జ్యోతి, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావు, తమ్మన సతీష్ కుమార్, జూపూడి కిరణ్, మలిశెట్టి చెంచురాములు, నంబూరు కుసుమ, కొల్లిపర సురేంద్ర, నరేంద్ర తదితరులు పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు.

**ప్రతిభావంతులకు సన్మానం**

ఆర్యవైశ్యసంఘం కార్యదర్శి వరదా హరిగోపాల్... నాగమణిల కుమారుడు రేష్మంత్ నీట్ ఫలితాల్లో విజయవాడ ఆకాష్ విద్యాసంస్థల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించటంతో రేష్మంత్ను సత్కరించారు. సీఎంఏలో జాతీయస్థాయిలో 36వ ర్యాంకు సాధించి న్యూఢిల్లీలో ప్రశంసాపత్రం, పతకం సాధించిన షణ్ముఖ జనరల్ స్టోర్స్ అధినేత వేముల పాండురంగారావు..దీపికల కుమారుడు వేముల హేమంత్ను సన్మానించారు.

# విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు

## విశ్రాంత ఎంఈఓ పిడుగు ప్రభాకర్ రావు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ-2 మహమ్మద్ మోమిన్, కలిదిండి విశ్రాంతి ఎంఈఓ పిడుగు ప్రభాకర రావు అన్నారు. ఆదివారం గోగినేని పాలెంలో ఆచార్య ఎన్జీరంగా జడ్పీ పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయులు నాదెళ్ల బసవేశ్వర రావు ఉద్యోగ విరమణ సందర్భంగా విశ్రాంత ఎంఈఓ వేమూరి మురళీకృష్ణ అధ్యక్షతన అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాదెళ్ల బసవేశ్వర రావు -ఉపాధ్యాయిని సునీత దంపతులను పలు మండలాల విశ్రాంత ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు పూలదం డలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు బసవేశ్వర రావు ఏ పాఠశాలలో విధులు నిర్వర్తించినప్పటికీ సమయపాలన పాటిస్తూ, విధులను అంకితభావంతో నిర్వర్తిస్తూ ఆ పాఠశాలల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఇటీవల గోగినేని పాలెం లో జిల్లాస్థాయి గ్రిగ్ మెమోరియల్ పోటీలను విజయవంతం చేసేందుకు దాతలను సమీకరించి అందరి సమన్వయంతో బసవేశ్వర రావు కీలకపాత్ర వహించారని అభినందించారు. ఉపాధ్యాయుడు బసవేశ్వర రావు మాట్లాడుతూ తమను అభినందించేందుకు విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మొదట సంప్రదాయ దుస్తులతో విద్యార్థినులు బసవేశ్వర రావు- సునీత దంపతులను ప్రాచీన సంప్రదాయ భజనతో పూల జల్లులతో సాదరంగా సభాస్థలికి తీసుకువచ్చారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఏఎంసీ ఉపాధ్యక్షులు అత్తలూరు గోపీచంద్ సర్పంచ్ కుంపటి సుశీల,ఎస్ఎంసి చైర్మన్ కుంపటి జీవన్ కుమార్, అంతర్జాతీయ టెన్నిస్ కోచ్, క్రీడా కారుడు అన్నే రత్నాకరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మల్లంపాటి పిక్చర్స్ రావు గుత్తికొండ సుభాష్ చంద్రబోస్ విశ్రాంత ఎంఈఓ నూతక్కి కోటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణకుమారి, శివ కోటేశ్వరరావు, తమ్మన వేణుగోపాలరావు, కొండపల్లి లక్ష్మీకుమారి, మత్తి హరి గోపాల్, ఎన్ సుధాకర్ రావు, పిడి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## శివనామ సంకీర్తనలో మున్సిపల్ చైర్మన్ వరలక్ష్మి

**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్ :** మండలంలోని రుద్రవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శంకర భారతి సనాతన సభ ఆధ్వర్యంలో విశేష అర్చన పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వేజెండ్ల గోపి పర్యవేక్షణలో అర్చక స్వాములు రమేష్ ఆధ్వర్యంలో సనాతన సభ 25 మంది వేద పండితుల వేదమంత్రోచ్ఛారణ నడుమ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు బిల్వార్చన పూజలు వేదోక్తంగా జరిగాయి.ఆలయ ప్రాంగణం శివనామ సంకీర్తనతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను



**పడవల మోహన్ త్రినాథ్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజల గొంతుకగా నిలిచే విలేకరులపై, మీడియా సంస్థలపై దాడులు జరగడం తీవ్రంగా ఆవేదన కలిగిస్తోంది.ఇది కేవలం ఓ ఛానల్పై దాడి కాదు,ఇది ప్రజాస్వామ్యాన్ని మట్టికరిపించాలనే కుట్ర. దాడులు, బెదిరింపులు, దౌర్జన్యం మన సంస్కృతికి ఎప్పుడూ చెల్లవు. సమస్యలపై నిజం చెప్పే మీడియాను అణచివేయాలనుకోవడం అప్రజాస్వామిక చర్య.మీడియా స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిది అని అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ ఆంధ్ర ప్రదేశ్ పడవల మోహన్ త్రినాథ్ అన్నారు.

## శ్రీ వల్లి, దేవసేన సమేతసుబ్రహ్మాస్వామి ణ్యేశ్వర వారిని దర్శించుకున్న రాష్ట్ర డిజీపీ హరీష్ కుమార్ గుప్తా



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని డిజీపీ హరీష్ కుమార్ గుప్తా కుంటబసమేతగా దర్శించుకున్నారు. ఆలయ వేదపండితులు, అర్చకబృందంపూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ఆలప్రాగణంలో పుట్టలో పాలుపోసి మెక్కులు చెల్లించుకున్నారు. అనతరం డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి, ప్రసాదాలను అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. డీజీపీతో పాటు కృష్ణాజిల్లా ఎస్పీ,ఆర్. గంగాధర్ రావు స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన కైలే



**పమిడిముక్కల జూన్ 29 మేజర్ న్యూస్:** మండల మండల పరిధిలోని అమీనపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరిమికొండ సత్యన్నారాయణ పెద్దకర్మ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ బాబు, మండల పరిషత్ వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్, మాజీ ఎంపిపి శౌంతి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు తిరుమలశెట్టి వాసు, ఎం.రాణి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్










**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల, టాస్క్ ఫోర్స్ కార్యాలయం లలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.







## సూర్యనారాయణ స్వామి వారికి విశేష పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న ఉషా పద్మిని సమేత సూర్య నారా యణ స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దీవి నరసిం హమూర్తి కృష్ణానది జలాలతో స్వామివారిని అభిషేకించి, విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భం గా పరిసర గ్రామాలనుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ జరిగింది

## స్వయంభూశ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి నూతన దేవాలయ నిర్మాణంనకు 10,00,016 విరాళం



**పెనుగంచిప్రోలు,జూన్ 29,మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలో (ఒక నాటి పెద కాంచీ పురం) గ్రామంలో ని అతి పురాతన కాలం నాటి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి నూతన దేవాలయ నిర్మాణం( పూర్తి గా రాతి కట్టడం) కొరకు,స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి నూతన దేవాలయ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీకి ఆదివారం దాతలు భారీవిరాళం అందించినారు. వీరు పెనుగంచిప్రోలు గ్రామ వాస్తవ్యులు కీ: శే కర్ల హనుమంత రావు కుమారుడు ప్రస్తుతం నివాసం ( యూ.ఎస్.ఏ. టెక్సాస్ ) కర్ల నాగ శేషు వారి ధర్మ పత్ని రాధిక వారి కుమార్తెలు భవిత కృష్ణ, తరుణిక కృష్ణ లతోఆదివారంనాడు స్వామి వారిని దర్శించుకుని, విరాళంగా అక్షరాలు.పది లక్షల పదహారు (10,00016=00) రూపాయలు ఇచ్చినారు. వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారికి, వారి కుటుంబ సభ్యులకు, శివ భగవాన్ ఆశీస్సులు. వెళ్ల, వేళ లా వుండాలని కోరుకుంటున్నా ము అని ఆలయ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



## యోగాభ్యాసనలో కలెక్టర్, కమీషనర్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆదివారం విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్ లో జరిగిన యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం., అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. రత్న ప్రియదర్శిని, యోగా ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు. యోగా సాధనను ఏ ఒక్క రోజుకో, నెలకో పరిమితం చేసుకోకుండా నిత్య జీవితంలో భాగం చేసుకునేలా ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆరోగ్యకర జీవన ప్రయాణంలో యోగాను తప్పనిసరిగా తోడుగా ఉంచుకోవాలని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్గం



**నాగయలంక మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పర్రచివర గ్రామపం చాయతీ పరిధిలో రెండు రోజులు క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో దగ్గరమైన ఇంటి యజమానితో నాగాయలంక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు మాట్లాడుతూ వారికి గవర్నమెంట్ వారి నుండి రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలను త్వరగా వచ్చేటట్లుగా చేస్తానని తెలియప రిచి మెండు లక్ష్మణరావు సహాయముగా 5000లు ఇచ్చితిరి కార్యక్రమములో గ్రామ తెలుగుదేశం పర్రచివర గ్రామ పంచాయితి అధ్యక్షుడు తాత శేష గిరి గ్రామస్తులు లోయ పెంటయ్య దేవన బోయిన లక్ష్మణ దేవబోయిన వెంకటేశ్వ రరావు దేవనబోయిన నాగేశ్వరరావు పాల్గొని విచారం వ్యక్తపరిచి ఉన్నారు.

## హంసలదీవికి తాగునీరు సరఫరా



**కోడూరు మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా చేశారు. ఆదివారం కోడూరు మండలం హంసలదీవి గ్రామస్తులకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు అందించారు. మండలి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్ర మాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షిం చారు. నియోజకవర్గంలోని తీర గ్రామాల ప్రజల దాహం తీర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెంకట్రామ్ తెలిపారు.

## హైదరాబాద్ స్విమ్మింగ్ పోటీలలో కాకతీయ స్విమ్మింగ్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ




**నందిగామ,జూన్ 29 మేజర్ న్యూస్:** హైదరాబాద్ నగరంలో గత రెండు రోజులుగా 25 మీటర్ల స్విమ్మింగ్ పోటీలు ఛాంపియన్ 25 వారు హైదరాబాద్ లో పుల్లల గోపీచంద్ అకాడమీ గచ్చిబౌలిలో ఈ పోటీలు నిర్వహించారు.. ఈ పోటీలకు నందిగామ కాకతీయ స్విమ్మింగ్ అకాడమీ నుండి మొత్తం 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో పార్టిసిపేట్ చేసి 12 బహుమతులు గెలుసుకున్నారు.హైదరాబాద్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అదే విధంగా బహుమతులు గెలిచిన విద్యార్థులందరికీ కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్ భారతి డైరెక్టర్స్ కాపా కార్తికేయ స్ఫూర్తి సుష్మ ప్రిన్సిపల్ సత్యమూర్తి మేనేజర్ కోటేశ్వరరావు కాకతీయ స్విమ్మింగ్ అకాడమీ కోచ్ గోపీచంద్ ఉపాధ్యాయుల బృందం పోటీలు బహుమతులు గెలుచుకొని నందిగామ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# శ్రీకొండలమ్మకు భక్తుల మొక్కుబడులు






**గుడ్లవల్లేరు జూన్ 29 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సందర్భముగా అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారిని సుమారు 15,000 మంది పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఉచితముగా మజ్జిగ, ప్రసాదము, త్రాగు నీరు, ఏర్పాటు చేసినారు. దేవస్థానము పరిసర ప్రాంతములలో శానిటేషన్, భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.



### గళ్ళా తిమోతి ఆధ్వర్యంలో డాక్టర్ గొరిపర్తి పవన్ సౌజన్యంతో

## గ్రామస్థులకు కంటి సమస్యల పరీక్షలు

మచిలీపట్నం మేజర్ న్యూస్ : బందరు మండలం పెదయాదర పంచాయతీలో ఆదివారం సర్పంచ్, మచిలీపట్నం జనసేన మండల పార్టీ అధ్యక్షులు గళ్ళా తిమోతి ఆధ్వర్యంలో నాగమణి రెటినా ఇన్స్టిట్యూట్, డాక్టర్ గొరిపర్తి పవన్ సౌజన్యంతో గ్రామస్థులకు కంటి సమస్యల పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు, చికిత్స మార్గాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు విరివిగా పాల్గొని టెస్టులు చేయించుకొని అవగాహన సదస్సు నిర్వించారు.ఈ సందర్బంగా సర్పంచ్ గల్లా తిమోతి మాట్లాడుతూ పరీక్షలు చేయించుకున్నవారు చికిత్స పొంది కంటికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భావిశెట్టి వాసు, వార్డ్ మెంబెర్స్ కొత్తపల్లి శ్రీకాంత్, విక్కుర్తి అర్జునరావు, కంచర్లపల్లి సీతయ్య, యన్న నరసింహ, జనసేన నాయకులు ఆడుసుమిల్లు శ్రీను, మాజీ ఎంపీటీసీ తూము బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## సాంప్రదాయంగా కంచలమ్మ తల్లికి వరద పాశం

### సాయంకాలానికి కురిసిన వర్షం

**కంచికచర్ల జూన్ 29 మేజర్ న్యూస్ :** స్థానిక చెరువు కట్టపై వెలసిన కంచలమ్మ తల్లికి ఆదివారం వరద పాశం కార్యక్రమం సాంప్రదాయ ప్రకారం నిర్వహించారు.ఉదయం మామిడి తోరణాలతో ఆలయాన్ని అలంకరించి,పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారికి పొంగళ్ళు చేసి అనంతరం వరద పాశం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు, భక్తులు మహిళలు హాజరు అయ్యారు. ఎన్నో ఏళ్లుగా, ఆనవాయితీగా వస్తున్న కంచలమ్మ తల్లికి వరదపాశం కార్యక్రమం ఈ సంవత్సరం కూడా వర్షాలు సుభిక్షంగా కురవాలని తలంపుతో నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కాగా సాయంకాలానికి వాతావరణం చల్లబడి వర్షించటం విశేషం.

## పెదపారుపూడిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**పెదపారుపూడి జూన్ 29 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలంలో గల రౌడీషీటర్లకు ఆదివారం స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగి వారిలో మార్పు వస్తే వారిపై ఉన్న రౌడీషీట్లను తొలగిస్తామన్నారు. అలా కాకుండా తిరిగి కొత్త నేరాలకు పాల్పడితే వారిని గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అంతేకాక మత్తు పదార్థాల వినియోగం, విక్రయం వంటివి చేసినట్లయితే ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. చెడు వ్యసనాలకు పాల్పడకుండా గతంలో జరిగినవి మర్చిపోయి సత్ప్రవర్తన కలిగి గ్రామాల్లో ఉండటంతో పాటు వారిపై ఎటువంటి కొత్త కేసులు నమోదు కాకుండా ఉంటే తప్పనిసరిగా రౌడీషీట్లను తొలగించి వారికి ఉపశమనం కలిగిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

# సీపీఐ నియోజకవర్గ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరణ




**జగ్గయ్యపేట, జూన్ 29,మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో ఆర్.టి.సి డిపో వద్ద గల పిల్లలమర్రి భవన్‌లో సీపీఐ పార్టీ నియోజకవర్గ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులు కరపత్రాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 1925 డిసెంబర్ 26వ తేదిన అవిర్భవించినది. ఆనాటి నుండి సామ్రాజ్యవాద,పెట్టుబడిదారీ, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా తాడిత,పీడిత ప్రజల కోసం, కార్మిక,కర్షక వర్గాల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటాలునిర్వహిస్తూనే ఉన్నదన్నారు. దళిత, గిరిజన,మైనారిటీ, బలహీన వర్గాల వారి హక్కుల రక్షణ కోసం, వారి ప్రయోజనాల పరిరక్షణ కోసం, నిర్విరామంగా కృషి చేస్తున్నదన్నారు.బ్రిటీష్ పాలన నుండి దేశానికి విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలకపాత్ర పోషించి న్నారు. స్వాతంత్ర్యం అనంతరం భూసంస్కరణల అమలుకోసం పెద్దఎత్తున ఉద్యమాలునిర్వహించినా రు.నిరంకుశ పాలనకు,రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 4 వేల మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలను,నాయకులను ఉద్యమానికి రక్త తర్పణం అర్పించిన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తూ,పాలకవర్గాలు తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఇసుక,మద్యం,మైనింగ్ మాఫియాలకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు ఆందోళనలు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కోసం పోరాడి విజయం సాధించిదని,టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు కేటాయించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ పథకాలు అందించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్, ఆస్తిపన్ను, నీటి పన్ను, చెత్తపన్ను విధింపునకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూనే ఉందన్నారు.సీపీఐ పార్టీ అధికారం ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్నే ఉందన్నారు.అక్రమ కేసులకు, అరెస్టులకు, నిర్బంధాలకు, జైలు జీవితాలకు భయపడకుండా ప్రజల పక్షాన నిలుస్తూ ఉద్యమాలను కొనసాగిస్తున్నారు.పేద, మధ్య తరగతి ప్రజలపై భారం మోసే పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరల పెరుగుదలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సచివాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించిన్నారు.ప్రభుత్వాల దమనకాండను ఎదుర్కొంటూ,అక్రమ కేసులకు,అరెస్టులకు బెదరకుండా ఈనాటికీ ప్రజల పక్షాన నిలిచి పోరుసల్పిస్తూనే ఉందన్నారు.నిత్యం ప్రజల పక్షాన నిలబడి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ పార్టీ నియోజకవర్గ మహాసభలు 2025 జులై 4 శుక్రవారం న జరుగనున్నాయనన్నారు.ఈ మహాసభలలో పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాన్ని నిర్మించుకోనేలా ఈ మహాసభ వేదిక కానున్నారు.ఈ మహాసభల నిర్వహణకు ఆర్థిక సహకారాన్ని అందించి మహాసభలను జయప్రదానికి సహకారం అందించవలసినదిగా ప్రతి ఒక్క పార్టీ సభ్యులను,పార్టీ అభిమానులకు విజ్ఞప్తి చేస్తూ కరపత్రాని విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు,షేక్ అసదుల్లా,మాశెట్టి రమేష్,మెటికల శ్రీనివాసరావు, నీలకంఠం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## బరువు పెరిగినా తగ్గినా అనర్థాలే...

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బరువు పెరిగినా తగ్గినా అనర్థాలేనని చందన న్యూట్రిషన్ సెంటర్ వ్యవస్థాపకరాలు జి చందన అన్నారు. ఉదయపు నడక మిత్రమండలి, మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ వాకర్స్ భవనాల్లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చందన మాట్లాడుతూ మందులు లేని జీవితం అనే అంశంపై ప్రసంగించారు. మన జీవన శైలి, తీసుకునే ఆహారం ఆరోగ్యానికి ప్రధాన కారణాలన్నారు. స్థూలకాయం వలన వచ్చే అనర్థాలను వివరించారు. అధిక బరువు, లావు, పొట్ట, కొవ్వు సులభంగా తగ్గించుకునే మార్గాలను వివరించారు. చిన్నారులకు, వృద్ధులకు ఎలాంటి ఆహారం అందించాలి అనే అంశం గురించి తెలిపారు. నడక మిత్ర మండలి అధ్యక్షులు జల్దు మురళీనాథ్ ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి ఘంటశాల రాము, కోశాధికారి వేదా లక్ష్మీ నరసింహం, జోన్ ఛైర్ పర్సన్ కారుమూరి రాజేంద్ర ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు లంకిశెట్టి నీరజ, విన్నకోట సత్యవతి(సంధ్య), టి ఆర్కే గుప్త,ఏఆర్కె బాబూరావు, అర్జా నరసింహారావు, వై జగన్మోహన రావు, పెసల వెంకటేశ్వర్లు, పి మధుసూదన రావు, మాటూరి రామమోహన రావు పాల్గొన్నారు.



## నేడు బడే మియా పదవీ విరమణ


**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ఇబ్రహీంపట్నంలోని నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో షేక్ బడే మియా ఫోర్ మెన్ గ్రేడ్ వన్ గా విధులు నిర్వర్తిస్తూ నేడు ఉద్యోగ పదవి విరమణ పొందుతున్నారు. థర్మల్ పవర్ స్టేషన్లో వివిధ హోదాల్లో గత 35 సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి ఉన్నత అధికారులు మన్నానలు పొందారు. 1990లో స్టేజ్2 లోకో ఆపరేటర్ కాంట్రాక్ట్ సి ఎల్ గా ఉద్యోగం పొందారు. ఐఎన్టీయూసీ కాంట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా పదవి చేపట్టారు. 1996లో జేఏసీ అధ్యక్షులుగా 1998లో పర్మినెంట్గా ఉద్యోగం పొందారు. 1998 నుంచి 2005. 327 పర్మినెంట్ యూనియన్ కి ప్రెసిడెంట్ గా పనిచేసే ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు 327 యూనియన్ కి రీజినల్ ప్రెసిడెంట్ గా పని చేశారు. 2017 నుండి 2024 వరకు హెచ్చి 67 యూనియన్ కి రీజినల్ ప్రెసిడెంట్ గా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందారు. యూనియన్ నాయకులు, కార్మికులు బడే మియాకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ నాయకులుగా బడే మియా విధులు నిర్వర్తిస్తూ విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారు.

## హంసలదీవి బీచ్‌కి పోటెత్తిన జనం



**కోడూరు మేజర్ న్యూస్ :** సరదా వద్దు జీవితమే ముద్దు మెరైన్ ఎస్ఐ పూర్ణ మాధురి. హంసలదీవి బీచ్ కి భారీగా తరలివచ్చిన పర్యాటకులు స్నానాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరదా వద్దు జీవితమే ముద్దు అని మెరైన్ ఎస్ఐ పూర్ణా మాధురి సూచించారు. ఆదివారం పెద్ద సంఖ్యలో పర్యాటకులు సముద్ర తీరానికి చేరుకోవడంతో మెరైన్ సిబ్బంది వారికి తగు సూచనలు సలహాలు అందించారు తీరం వెంబడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ. నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## ఉల్లిపాలెంలో వేంచేసి అన్న గోదా రాజ్యలక్ష్మి ఆలయంలో కోటి అష్టాక్షరి మహా యజ్ఞం...



**కోడూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ఉల్లిపాలెం గ్రామంలో గోదా రాజ్యలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామి వారి ఆలయంలో కోటి అష్టాక్షరి మహా యజ్ఞాన్ని నిర్వహించనున్నట్లు. త్రీ దండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామీజీ తెలిపారు ఆదివారం ఆలయం వద్ద నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది ఏప్రిల్ 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు 13 రోజులపాటు మహా యజ్ఞాన్ని నిర్వహించేందుకు పండితులు ముహూర్తం నిర్ణయించాలని వెల్లడించారు.

# వృత్తి విద్య శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆదివారం హెచ్ సీఎల్ ఫౌండేషన్, వాసవ్య మహిళా మండలి సంయుక్తగా అమ్మ ప్రాజెక్ట్ కార్యక్రమం లో భాగంగా, వాసవ్య మహిళా మండలి సిల్వర్ జూబ్లీ హాల్‌లో ఫ్యాషన్ డిసైనింగ్, బ్యూటిషన్, టాలీ కోర్స్ లకు సంభంధించి, వృత్తి విద్య శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ లో భాగముగా, డా. బి. కీర్తి మాట్లాడుతూ, మన వాసవ్య మహిళా మండలిలో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు మీ తోటి వారికి మీరు నేర్చుకొన్నవి నేర్పి, ప్రతి మహిళను ఆర్థికముగా అభివృద్ధి పధంలో నడిపించాలి అని చెప్పటం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా కలక్టర్, జిల్లా మేజిస్టేట్ డా. జి.లక్ష్మిషా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. బి. కీర్తి కీర్తి ప్రెసిడెంట్ వాసవ్య మహిళా మండలి, రష్మీ సెక్రటరీ వీఎంఎం, డా.. పి. దీక్షా, మెడికల్ ఇంచార్జి పాల్గొన్నారు. వాసవ్య మహిళా మండలిలో ట్రైనింగ్ పొందిన వివిధ విభాగాల నుండి లబ్ది పొందిన కొంతమంది, వారి జీవితంలో వచ్చిన మంచి మార్పులను గురించి కలెక్టర్ ముందు చెప్పటం జరిగింది. గౌరవ కలెక్టర్ మాటలాడుతూ, నేను వాసవ్య మహిళా మండలి కు రావటం నాకు చాలా సంతోషముగా ఉంది. వాసవ్య మహిళా మండలి కార్యక్రమాలు ఆదర్శనియ్యం, గోరా ఆశీయాలను ముందు తరాలవారికి కూడా అందేలా చేస్తున్న మీకు నా అభినందనలు. వాసవ్య మహిళా మండలి అంటే గేమ్ చేంజర్ అని చెప్పటం జరిగింది. గవర్నమెంట్ నుండి చేయవలసిన వెల్ఫేర్ స్కీమ్ లకు, నేను చేయవలసినవి తప్పకుండా చేస్తాను అని చెప్పినారు. పీ-4 అనే కాన్సెప్ట్ ను వాసవ్య మహిళా మండలి చేయటం ఆనందముగా వుంది అని అన్నారు. వృత్తి విద్య కోర్స్ లు పూర్తి చేసిన వారికి కలెక్టర్ చేతులమీదుగా సర్టిఫికెట్ లు అందజేయడం జరిగింది. చివరగా రష్మి వందన సమర్పణ చేయటము జరిగింది.





## వీరులపాడు నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**వీరులపాడు, జూన్ 29, మేజర్ న్యూస్:** మండల ప్రెస్ క్లబ్ లో ఆదివారం సమావేశం లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా జి.వి.ఎస్.వర ప్రసాద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పత్తిపాటి వాసు, కార్యదర్శిగా కీసర వెంకట్, కోశాధికారిగా యర్రంరెడ్డి ప్రదీప్, గౌరవ అధ్యక్షుడిగా లాల్ మహ్మద్ గౌస్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశం లో ఇటీవల మరణించిన తాళ్ల శ్రీనివాసరావు అకాల మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. మహా న్యూస్ ఛానెల్ కార్యాలయం పై బిఆర్ఎస్ శ్రేణుల దాడిని



ఖండిస్తూ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

## నరసింహారావుపాలెంలో భక్తిశ్రద్ధలతో గాయత్రీ అమ్మవారి సారె






**వీరులపాడు జూన్ 29 మేజర్ న్యూస్ :** నరసింహారావుపాలెంలోని అగస్త్య పీఠంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గాయత్రి అమ్మవారికి ఆషాడ మాస సారె కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. జూన్ 29, 2025, ఆదివారం ఉదయం 9 గంటలకు మేళ తాళాలతో వేలాది మంది మహిళలు ఊరేగింపుగా సారె సమర్పించారు. అనంతరం వారాహి అమ్మవారికి సామూహిక కుంకుమా ర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1500 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. కుంకుమార్చనల అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి సతీమణి భట్టి నందిని విక్రమార్క, కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమాలు హిందుత్వాన్ని పెంపొందిస్తాయని, ఈ పీఠం చుట్టుపక్కల గ్రామాలు, రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిఐ చవాన్,ఎస్ఐ అనిల్,మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, తెలంగాణ కాపు అధ్యక్షులు కొండ దేవయ్య, వీరులపాడు ఎంపీపీ కోటేరు శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిశెట్టి భాస్కరరావుతో పాటు వేలాదిమంది మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారని అగస్త్య పీఠం పీఠాధిపతి సుగుణానంద గాయత్రి స్వామి తెలిపారు.





# మనం చేసిన మంచిని చెప్పండి... వైసీపీ కుట్రలను వివరించండి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ కార్యాచరణ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినాయకత్వం మొదలుకుని పార్టీ కార్యకర్త వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ను నెల రోజులు చేపట్టేలా టీడీపీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. దీనికి సన్నాహక సమావేశంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. “ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసింది. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా ప్రజలకు వివరించాలి. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తామని ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ మాటిచ్చాం. ప్రజలు నమ్మి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాన్ని కట్టబెట్టారు. నమ్మి ఆదరించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనపై ఉంది.” అని చంద్రబాబు వెల్లడించారు.

**ప్రజల్లోకి వెళ్లడానికి నామోషీ వద్దు**

‘ప్రజల్లోకి నామోషీ లేకుండా వెళ్లి ప్రభుత్వం చేసిన పనుల్ని వివరించండి. చేసిన పనులు చెప్పడంతో పాటు.. అమలు కాని పనులు ఎందుకు అవ్వలేదో చెప్పాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే వారు అంత ఆదరిస్తారు. పనిచేయడం ఒక ఎత్తు...జనానికి అందుబాటులో ఉండటం మరొకఎత్తు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులు దౌర్జన్యాలు చేసినా ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. నిర్మొహమాటకుండా వ్యవహరించి గెలుపే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేశాం. సోషల్ రీ-ఇంజనీరింగ్ చేశాం. 2014లో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశాం. కానీ రాజకీయం మరిచిపోయాం. చేసింది చెప్పుకోలేకపోయాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలి.’ అని సీఎం చంద్రబాబు సూచించారు.

**నాటి తప్పులు పునరావృతం కాకూడదు**

“2014లో రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుకుంటూ ఎవరికీ ఇబ్బంది లేకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా చేసి చూపించాం. కానీ చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలు చెప్పారు. లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించారు. కుట్రలు పన్నారు. 2019 ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. సాక్షిలో గుండెపోటుతో చనిపోయారని ప్రసారం చేశారు. నేను కూడా నిజనేమో అనుకున్నాను. హత్య చేసిన వాళ్లు జాగ్రత్త పడ్డారు. కంట్రోల్ చేయాల్సిన మనం ఏమరపాటుకు గురయ్యాం. బెడ్రూం, బాత్రూంలో రక్తం కడిగి శవానికి కుట్లు వేయించి ఫ్రీజర్‌లో పెట్టారు. పోస్టుమార్టం చేయాలని వివేకా కూతురు సునీతారెడ్డి అడిగి తర్వాత పోస్టుమార్టం చేయగా గొడ్డలివేటని తేలింది. అప్పుడు మళ్లీ మాటమార్చి...నా తండ్రిని చంపారు, మా బాబాయిని చంపారు, నన్ను అనాథను చేశారని మాట్లాడితే రాష్ట్రం నమ్మింది. అలాగే కోడికత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక కూడా ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఇలా వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని లైటుగా తీసుకోకూడదు. మనం చేస్తున్న మంచిని ఏ స్థాయిలో వివరిస్తున్నామో.. వారి కుట్రలను కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది.” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అందరి గురించి తెలుసు... సర్వేలు చేయిస్తున్నా**

“ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరు, పాలన గురించి చాలా రకాలుగా సర్వేలు చేయిస్తున్నా. ఏదో ఒక్క సర్వే కాదు.. రకరకాల మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నా. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో రియల్ టైమ్‌లో తెలుసుకుంటున్నా. ఏ నాయకుడు ఏ విధంగా ప్రజలకు పనులు చేస్తున్నారో కూడా తెలుసుకుంటున్నా. మనం ఏం చేశామనే అంశంతో పాటు.. ప్రజలు, కార్యకర్తలతో ఎలా వ్యవహరిస్తారోననేది కూడా ముఖ్యం. కష్టపడి పని చేసే వారికి మంచి పదవులు దక్కుతాయి. ఏడాది ముందు ఎన్నికల కోసం పని చేస్తే ప్రజలు నమ్మరు. అందుకే మొదటి నుంచే పొరపాట్లు సరిదిద్దుకుని, పాలనలో లోటుపాట్లు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. పార్టీ కోసం అంకితమై పనిచేసే వారిని గుర్తించేకుని పనియాల్సిన బాధ్యత మనపై ఉంది. వారసులైనా సరే.. పని చేస్తేనే వారికి పదవులు వస్తాయి. లేకుంటే వారికో నమస్కారం పెట్టేస్తాను. ఎర్రన్నాయుడు పార్టీ కోసం పని చేశారు.. రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రి అయ్యారు. బాలయోగి మరణించిన సమయంలో హరీష్ చిన్నవాడు. ఇప్పుడు ఆయనకు సీటు ఇచ్చి ఎంపీ చేశాం. మాకు వారసత్వ ఉంది, పని చేయం అని చెప్తే కుదరదు. కష్టపడే వారికి చేయూతనిస్తా...దాన్ని మీరు నిలబెట్టుకోవాలి.” అని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేలతో భేటీలు నిర్వహిస్తా..**

“ఎమ్మెల్యేలతో భేటీ అవుతాను. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలతో ముఖాముఖి అయ్యాను. ఎమ్మెల్యేలు చెప్పింది ఓపిగ్గా వింటా.. వారు చెప్పిన వాటిల్లో ఆచరించదగ్గవి ఉంటే అమలు చేస్తా. అలాగే ఎమ్మెల్యేల్లో ఏమైనా తప్పులుంటే వారికే చెబుతా. సరిచేసుకోవడానికి టైమ్ ఇస్తా. ఎలా సరిచేసుకోవాలోననే అంశంపై సలహాలు, సూచనలు చేస్తా. మారితే ఆనందిస్తా...లేదంటే మొహమాటం లేకుండా నిర్ణయం తీసుకుంటాను. ఇదేదో ఎమ్మెల్యేలకే కాదు... నా సొంత నియోజకర్గంలో ఎవరు తప్పు చేసిన పక్కనపెడతా. డబ్బులుంటే గెలుస్తామనే భావించడానికి లేదు. ప్రజలకు అందుబాటులో ఉండాలి.. కార్యకర్తల్లో మంచి పేరు తెచ్చుకోవాలి. ఎన్నికల్లో డబ్బులు పంచడం బాధాకరం. పింఛన్లు ఇచ్చి, ఊరూరా రోడ్లు వేసి, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసి కూడా డబ్బులు పంచాలనుకోవడం మంచిది కాదు. ప్రజలకు అందుబాటులో ఉంటారో వారికే ప్రజలు ఓట్లు వేస్తారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసినా 11 సీట్లు మాత్రమే వచ్చాయి. అన్నింటికీ డబ్బులు పనిచేయవు. ఆదర్శవంతమైన, అభివృద్ధి రాజకీయాలు చేద్దాం.” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు**

“వైకుఠంపాళి అభివృద్ధి వద్దు. సుస్థిర ప్రభుత్వం ఉండటం చాలాముఖ్యం. సింగపూర్‌లో 60 ఏళ్లుగా ఒకేపార్టీ అధికారంలో ఉంది. 2004, 2019లో టీడీపీ మళ్లీ గెలిచి ఉంటే రాష్ట్ర రూపురేఖలు మారేవి. గత పాలకుల వల్ల రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. దీన్ని తిరిగి రాబట్టాలంటే కొంత సమయం పడుతుంది. మన ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెడుతున్నారు. ఏడాదిలో రూ.9.34 వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, జిందాల్, ఎల్జీ వంటి కంపెనీలు వచ్చాయి. సీమలో ఎయిరో స్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం సూర్యఘర్ రూఫ్‌టాప్ కింద 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రకారం విధ్వంసం నుంచి వికాసం వైపు మళ్లాం. ఏడాదిలో అన్నీ చేశామని చెప్పడం లేదు. అందుకే సుపరిపాలనలో తొలి అడుగు అని చెప్తున్నాం. ఎన్నికల సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని సహకరించారు. ప్రజలు ఇచ్చిన ఎంపీ స్థానాలు రాష్ట్ర పరపతికి ఉపయోపడుతున్నాయి. టీడీపీ ఎప్పుడూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయదు, చేయలేదు. విశ్వసనీయతకు మారుపేరుగా రాజకీయాలు చేశాం. 2014, 2024లో కూడా కేంద్రం నుంచి సహకారం అందిన సహకారాన్ని రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించుకుంటున్నాం. కేంద్ర సహకారం లేకుంటే వెంటిలేటర్‌పై నుంచి వచ్చే అవకాశం కూడా ఉండేది కాదు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కివెళ్లింది.’ అని చంద్రబాబు అన్నారు.

**సంక్షేమంలో మనమే... అభివృద్ధిలోనూ మనమే**

‘దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ.34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చాం. తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకం వర్తింపజేశాం. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. కోకోకు రైతులకు కిలోకు రూ.50, మామిడికి కేజీకి రూ.4లు ఇస్తున్నాం. పొగాకును కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం. ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం. 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది... అదే రోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15 వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. పాలసీలు ఎంతమంచివైనా అమల్లో తూట్లు పొడిస్తే సమస్యలు వస్తాయి. ఎవరి పరిధిలో వారు పనిచేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలం. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. పనులు వేగంగా సాగుతున్నాయి. ఏడాదిన్నరలో పోలవరం పూర్తవతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకొచ్చాం. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసుకంటున్నాం. వాట్సాప్ గవర్నన్స్ సేవలను ఆగస్టు నెలకు 703కు పెంచుతాం. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటీని ప్రమోట్ చేశా... నేడు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేస్తున్నాం. టెక్నాలజీ వాడకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉంది. దేశంలోనే మొదటిసారి క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం.” అని చంద్రబాబు అన్నారు.

**రాజకీయ ముసుగేసుకున్న క్రిమినల్స్‌తో నష్టం**

‘రానురాను రాజకీయాలు పూర్తిగా మారిపోతున్నాయని, ఆర్థిక ఉగ్రవాదులు రాజకీయాల్లోకి వచ్చారు. ఉగ్రవాదం ప్రపంచానికి ఎంత ప్రమాదమో, ఆర్థిక ఉగ్రవాదం కూడా దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అంతే ప్రమాదకరం. రాజకీయ ముసుగు వేసుకుని నేరస్తులు తిరుగుతున్నారు. రౌడీలు రాజకీయ ముసుగువేకున్నప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదం ఏర్పడుతుంది. దీనికి 2019 ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. కోడికత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఇప్పుడు మళ్లీ ప్రతిపక్షంలోకి వచ్చాక ఇంటిముందు గడ్డి కాలిపోయింది, సెక్యూరిటీ లేదు అని గోల చేస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఇవ్వండంటే ఇవ్వమని మాట్లాడ తారు. రాజకీయ నాయకలను పరామర్శించడంలో తప్పులేదు..కానీ గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లనా.? రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌పై చర్యలు తీసుకుంటే తప్పా.? కారు టైరు కింద పడి మనిషి చనిపోతే పట్టించు కోకుండా పక్కకు ఈడ్చి పడేశారు. ఇదేనా సామాజిక బాధ్యత? సొంత పత్రిక, ఛానల్‌లో తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. ప్రజల భద్రతే నాకు ఎన్డీయే ప్రభుత్వానికి ముఖ్యం. కులం, మతం పేరుతో రెచ్చగొడుతున్నారు. పాస్టర్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే పోలీసులు చంపారని అంటున్నారు. ఆధారాలు ఇవ్వ మంటే ఇవ్వరు. తప్పుడు ప్రచారాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండండి. దేశంలో ఏ పార్టీ పేపరు, టీవీ పెట్టలేదు. ఏ పార్టీ ఇలా బరితెగించి ప్రవర్తించడం లేదు. పేపరు, టీవీనే కాపాడతాయి అనుకుంటే 11 సీట్లు వచ్చేవి కావు. ప్రజలన్ని మభ్యపెట్టడనికి మాత్రమే పనికొస్తాయి.’ అని టీడీపీ అధినేత విమర్శించారు.

**మళ్లీ అదే విషం చిమ్ముతున్నారు**

గతంలో అమరావతి రాజధానిపై విష ప్రచారం చేసి వివిధ సంస్థల నుంచి వచ్చే రుణాలు ఇవ్వకుండా చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఇప్పుడు మైనింగ్‌పై అదే అబద్ధాలు చెప్పి లేఖలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘మద్య నిషేధం చేస్తామని చెప్పి ఆ ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తేవడం తప్పు. కేంద్రం ఎంతివ్వాలో అంతే మొత్తంలో రుణం తీసుకుంటున్నా. కార్యకర్తలు, ప్రజల్లో ఆశలు ఉన్నాయి. 2029లో గెలుపే నా ప్రణాళిక. హార్డ్ వర్క్ కాదు...స్మార్ట్ వర్క్ చేయండి. ఆ స్కిల్స్ మీకు ఉంటే ఏంజాయ్ చేస్తూ పని చేయవచ్చు. ఇష్టం లేకుండా పని చేస్తే కష్టంగా ఉంటుంది.’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# యోగ ముగింపు క్లాసులలో చైర్‌పర్సన్ కృష్ణకుమారి



**నందిగామ, జూన్ 29, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నందిగామ మున్సిపాలిటీ వారి సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కెవిఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉచిత యోగా క్లాసుల ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ గత 27 రోజులుగా యోగా చార్య సంగేపు సుబ్బారావు గురూజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గురూజీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం యోగ మన సంస్కృతి, మన సంపద, నిత్యజీవితంలో ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకోగలమని, మనకు వారసత్వముగా వచ్చిన యోగాను మనమందరం ఆచరించటంతో పాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నాలుగో వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పబ్బతి గుప్తా యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ చొరవతో అంగన్వాడి స్థల వివాదం పరిష్కారం

**గన్నవరం(హనుమాన్ జంక్షన్), జూన్ 29, మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని అంగన్వాడి స్థల వివాదానికి ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కేవలం గంట వ్యవధిలోనే అధికారులు పరిష్కారించారు. బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో శనివారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యటించారు. కాకులపాడు ఛానల్ కు నీటిని విడుదల చేసేందుకు గ్రామంలోని చింతా సీతయ్య జూనియర్ కళాశాల మీదుగా ఏలూరు కాలవ వద్దకు వెళ్లారు. నీటి విడుదల అనంతరం తిరిగి వస్తుండగా కళాశాల పక్కనే ఉన్న అంగన్వాడి కార్యకర్తలు స్థల వివాదాన్ని యార్లగడ్డకు వివరించారు. అంగన్వాడి భవనం ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని స్థల వివాదం కారణంగా ప్రహరీ గోడ నిర్మాణం ఆగిపోయిందని ఎమ్మెల్యేకి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు తక్షణం సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమస్యను ఇంతవరకు తన దృష్టికి ఎందుకు తీసుకోరాలేదని అంగన్వాడీ సిబ్బందిని సున్నితంగా మందలించారు. ఎమ్మెల్యే ఆదేశాల మీదకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు గంట వ్యవధిలోనే భూమిని సర్వే చేసి అంగన్వాడీ స్థలానికి హద్దులు నిర్ణయించి మార్కింగ్ చేశారు. దీంతో ప్రహరీ గోడ నిర్మాణానికి మార్గం సుగుమంఅయ్యింది. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య కేవలం గంట వ్యవధిలో పరిష్కారం కావడంతో అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ యార్లగడ్డ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని డ్రైనేజీ వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పగా వెంటనే గ్రామంలోని డ్రైనేజీలు అన్నీ శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెరికీడు వంతెన వద్ద ఏలూరు కాలువ రేవుని శుభ్రం చేసి మరమ్మత్తులు నిర్వహించాలని యార్లగడ్డ వెంకట్రావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.



గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఎమ్మెల్యే హెచ్చరించారు. గన్నవరం నియోజకవర్గంలో పనిచేసే అధికారులకు మాత్రమే స్థానం ఉంటుందని పనిచేయలేని వారు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు వేగిరెడ్డి పాపారావు, దయ్యాల రాజేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్, మున్నంగి బాబురావు, భూపతి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ వైద్య సేవల శకం ప్రారంభం

## ఘనంగా వైస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం





**విజయవాడ, జూన్ 29 మేజర్ న్యూస్ :** నగరంలోని కానూరు, పంటకాలువ రోడ్డులో వైస్ హాస్పిటల్స్ 29 జూన్ 2025న ఘనంగా ప్రారంభమైంది. ఆధునిక వైద్య సదుపాయాలు, నూతన సాంకేతికత, మానవతాదృక్పదంతో నిర్మితమైన ఈ హాస్పిటల్ స్థానిక ప్రజలకు విశ్వసనీయ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. వైస్ హాస్పిటల్లో సర్జికల్, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, గైనకాలజీ, ఆబ్స్టెట్రిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, & సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ, రేడియాలజీ, ఈఎన్ టి, ఆర్థోపెడిక్స్ వంటి విభాగాల్లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా డా. సుధా చదలవాడ, శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఫౌండేషన్ ఛైర్పర్సన్, డా. నాగేశ్వరరావు చదలవాడ, డైరెక్టర్ జనరల్, డా. పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్ ఫౌండేషన్, ప్రొఫెసర్ డా. ఎన్. సుబ్బారావు, ఎం.ఎస్.డీస్ గాయత్రి విద్యాపరిషత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కేర్ & మెడికల్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ మెడికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ ప్రసిద్ధ ప్రసూతి, గైనకాలజీ నిపుణురాలు, హైదరాబాద్ జెజె హాస్పిటల్ వ్యవస్థాపకురాలైన డా. జయంతి రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిథులుగా కొల్లు రవీంద్ర-మైన్స్ & జియాలజి శాఖ మంత్రి, బోడె ప్రసాద్-ఎమ్మెల్యే, పెనమలూరు, గద్దె రామ్మోహనరావు - ఎమ్మెల్యే, విజయవాడ ఈస్ట్, రాజగోపాల్ శ్రీరాం-ఎమ్మెల్యే, జగ్గయ్యపేట హాజరయ్యారు. 1) డా॥ పవన్ వెలినేని-డియన్బి (సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి)- ఏఐజి, హైదరాబాద్ 2) డా॥ శ్రీరమ్య కంటిపూడి, యంస్ (ఒబిజివై) స్త్రీల ఆరోగ్యం, ప్రసూతి విభాగంలో అనుభవం గల నిపుణురాలు ఆధ్వర్యంలో వైస్ హాస్పిటల్లో 24 గం.ల ఎమర్జెన్సీ సేవలు, ఫార్మసీ, ల్యాబ్ సదుపాయాలు, అధునాతన ఇమేజింగ్ సిస్టిమ్స్ అందు బాటులో ఉన్నాయి. హాస్పిటల్ విశాలమైన గదులు, కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విభాగాలలో సౌకర్యవంతమైన చికిత్స వాతావరణాన్ని అందిస్తామని డా. పవన్ వెలినేని తెలియజేశారు.

# నేడు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో అవినీతిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేయించాలి అన్నారు. ఎన్ఆర్జిఎస్ చట్టం మేరకు ఉపాధి హామీ పనులు గ్రామ పంచాయతీల ద్వారానే జరిపించాలని కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని తక్షణమే వర్తింపచేయాలని కేంద్రం విడుదల చేసిన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు 1150 కోట్ల రూపాయలు స్థానిక సంస్థలకు తక్షణమే జమ చేయాలన్నారు. ఈ బిల్లుల చెల్లింపులు రాజకీయ జోక్యం నివారించాలని రాజ్యాంగం లోని ఆర్టికల్ 73, 74 సవరణ మేరకు సర్పంచులకు ఉన్న అధికారాలు అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 11ను రద్దుచేసి గాలిలో ఉన్న 1350 మంది పంచాయితీ సెక్రటరీలకు పోస్టింగులు ఇచ్చి పది నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం హామీ మేరకు గ్రామాలలో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను స్థానిక సంస్థల ఖాతాలో జమ చేయాలని సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీలకు గౌరవ వేతనాలు వెంటనే పెంచాలని ప్రస్తుతం అమలులో ఉన్న గౌరవ వేతనాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ధర్నా చౌక్ వద్ద నిరసన తెలిపి వినతి పత్రాలను కలెక్టర్లకు అందజేయనుందామని ఈ కార్యక్రమానికి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అనుబంధ సంస్థలు ప్రతినిధులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ సీనియర్ వైసీపీ నేతలు సింహాద్రి రామచంద్రరావు గరికిపాటి కృష్ణారావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 29, మేజర్ న్యూస్ :** ఈ నెల 30వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 30వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.




18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999